రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో మహబూబ్‌నగర్ విజేత

నవతెలంగాణ- రాజాపూర్



రాజపురం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 67 వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ అండర్ 17 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాయ్స్ మొదటి ఫ్లేస్ మహబూబ్‌నగర్ రెండో ఫ్లేస్ ఖమ్మం మూడో ఫ్లేస్ అదిలాబాద అదే విధంగా గర్ల్స్ మొదటి ఫ్లేస్ నిజామాబాద్ రెండో ఫ్లేస్ నల్గొండ మూడో ఫ్లేస్ రంగారెడ్డి గెలుపొందారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

ఆదివారం | అక్టోబర్ 22, 2023 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో కొర్ర శాంతి అనారోగ్యానికి గురైనప్పుడు ఆస్పత్రిల్లో చూపించడానికి చాలా డబ్బులు ఖర్చయ్యాయి అని బాధపడుతున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం సహాయనిధికి దరఖాస్తు పెట్టుకోవడంతో దాదాపుగా రెండు లేదా మూడు నెలల్లోనే సీఎం సహాయ నిధి కింద రూ. 25 వేల చెక్కును బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర తండా సర్పంచ్ హన్యా నాయక్, వార్డ్ మెంబర్ చందర్, కిషన్ నాయక్, వాల్యా నాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ఎటు వైపు

- అధికార పార్టీకి దూరంగా యువత
- ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించని ప్రభుత్వం
- వ్యతిరేక ఓటర్లు ఎక్కువ
- రైతుబంధు ఇచ్చిన ఇతర వ్యవసాయ సహాయం అందకపోవడంపై విముఖత
- అయోమయంలో అధికార పార్టీ నాయకులు
- యువతను ఆకట్టుకునే ప్రయత్నంలో ప్రతిపక్షాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయి. వృద్ధాప్య పింఛన్లు రైతుబంధు కళ్యాణ లక్ష్మి సహాయంతో లబ్ధి పొందిన వారు తమ పార్టీని అక్కున చేర్చుకుంటారని అధికార పార్టీ నాయకులు లెక్కలు వేస్తున్నారు. దీనికి భిన్నంగా ప్రతిపక్ష పార్టీ వారు ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమను గట్టికిస్తాయని భావిస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులు విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం మీద ఆగ్రహంతో ఉన్నారు. అన్నిటికి మించి తొలి ఓటర్ నుంచి తీవ్ర వ్యతిరేకత ఉంది. అధికార పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా తమ గెలుపు అతి సునాయసమని ప్రతిపక్ష పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొడంగల్ ,షాద్‌నగర్ తో కలిపి 14 నియోజకవర్గాలున్నాయి. 45 లక్షల జనాభా ఉంది. సుమారు 35 లక్షల ఓటర్లు ఉన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు 35వేల మంది వృద్ధులు వితంతువులు గీతా కార్మికులు ప్రభుత్వము నుండి పింఛను తీసుకునేవారు ఉన్నారు. వీరంతా ప్రభుత్వానికి అనుకూలంగా ఓట్లు వేస్తారని అధికారపక్ష ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఎన్ని లెక్కలు వేసిన ఇందులో సగం మంది మించి అధికార పార్టీకి ఓటు వేయరు.ముఖ్యంగా రైతుబంధు ఉచిత విద్యుత్తు పొందుతున్న లబ్ధిదారులంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తారని అంచనా కడుతున్నారు. గ్రామాలలో పింఛన్దారులు ఎంతమంది ఉన్నా వాళ్ళ మనుమలు మనుమరాలు కుమారులు ఉద్యోగాలు లేక వీధుల్లో కూలి పనులు చేస్తున్నారు. డిగ్రీ ఈజీ చేసిన వారు సైతం ఉపాధి పనులు చేస్తున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ఏ ఒక్క నోటిఫికేషన్ వేయలేదు. వేసిన పూర్తిస్థాయిలో ఖాళీల భర్తీ జరగలేదు. టిఎస్పిఎస్ సీ నోటిఫికేషన్ వేసి పరీక్షలు జరిగిన లీకేజీ వల్ల వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగులపై ఆశలు వదులుకున్నారు. మొన్న జరిగిన పోలీస్ రిక్రూట్మెంట్ విషయంలోనూ ఈ డబ్ల్యూ ఎస్ 46 జీవో వల్ల అర్హులైన అనేకమందికి ఉద్యోగం రాలేదు. రాష్ట్రం వచ్చిన తర్వాత తొమ్మిది సంవత్సరాలలో ఒకేసారి డీఎస్సీ వేశారు. ఆ తర్వాత ఉపాధ్యాయుల భర్తీ మాటే ఎత్తలేదు. నీళ్ల నిధులు నియామకాల పేరుతో రాష్ట్రం సాధించినప్పటికీ నియామకాల విషయంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఇలాంటి అనేక సమస్యలను విద్యార్థులు యువత భరిస్తున్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న వారు అధికార పార్టీపై ఆగ్రహంతో ఉన్నారు. ఇక రుణమాఫీ అందరివారు దళితులకు మూడెకరాల సాగుభూమి దళిత బంధు బీసీ బందు రెండు పడకల గదుల నిర్మాణం వంటి అనేక పథకాలను హామీ ఇచ్చి అమలు చేయలేకపోయారు. పథకాలు ఆశించి విఫలము అయినవారు అధికార పార్టీకి దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

ప్రధానంగా ప్రతి నియోజకవర్గంలో 40 వేల మంది పింఛన్దారులు ఉంటే మరో నలభై వేల మంది తొలి ఓటర్లు యువత ఉన్నారు. వీరంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేస్తారు. ఎవరైనా పింఛను తీసుకునే వాళ్ళు అనుకూలంగా ఉంటే తమ మనుమలు మనవరాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రోత్సహిస్తారు. రైతుబంధు కళ్యాణ లక్ష్మి వంటివి కొన్ని సంక్షేమ పథకాలు ఉన్నప్పటికీ ఇంకా రైతులకు సబ్సిడీతో కూడిన పథకాలు ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి. దళితులకు 3 ఎకరాల సాగు భూమి రుణమాఫీ నిరుద్యోగ భృతి ఒంటి సంక్షేమ పథకాలు అందక అనేకమంది అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో యువత మహిళలు ఉద్యోగస్తులు విద్యార్థులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీలకుండా విధానపరమైన నిర్ణయం తీసుకొని ఓట్లు వేయగలిగితే అధికార పార్టీకి ప్రతికూలమైన వాతావరణం నెలకొనే అవకాశాలు ఉన్నాయి.



నేడు అసెంబ్లీ ఎన్నికలు కార్మికుల మేనిఫెస్టో

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అసెంబ్లీ ఎన్నికలలో కార్మికుల మ్యానిఫెస్టో విడుదల ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సీఐటీయూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 10 గంటలకు సిఐటియు జిల్లా కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికలు కార్మికుల మేనిఫెస్టో అనే అంశంపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి సెంట్రల్ ట్రేడ్ యూనియన్ మరియు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు సంఘటిత అసంఘటిత రంగంలోని కార్మిక రంగాల నాయకులు, రిజిస్టర్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు హాజరై తమ తమ డిమాండ్లను అందజేయాల్సి ఉందన్నారు. కాబట్టి సంఘటిత రంగంలోని రైల్వే టెలికాం ,పోస్టల్, ఎల్ఐసి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మిక సంఘాలు మరియు అన్ని రంగాల కార్మిక నాయకులు హాజరై తమతమ డిమాండ్లను తెలియపరచాలని కోరారు.

బెదిరింపులు, దాడులకు భయపడొద్దు

- మాజీ ఎమ్మెల్యే వై శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల నుండి వచ్చే బెదిరింపులు దాడులకు భయపడద్దని మంచి రోజులు వస్తున్నాయని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని11వవార్డులో ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఎర్పుల నాగరాజు ఆధ్వర్యంలో బాలాజీ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బ్రహ్మయ్య. డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చంద్ర కుమార్ గౌడ్. ఆధ్వర్యంలో 11వ. వార్డులో ఉన్న ఓటర్లకు 6.గ్యారెంటీలు ప్రజలకు వివరిస్తూ వచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అన్ని ప్రశ్నించారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాలమూరు అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించానని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. మహబూబ్ నగర్ ప్రజలు ప్రశ్నిస్తే వారిపైన కేసులు. కబ్జాలు, బెదిరింపులు. దాడులు. జరుగుతున్నాయని గుర్తుచేశారు.తొందరలో కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపొందుతారని భీమ వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి వారికి మేలు చేసేలా స్కీమ్ లు ఉండాలన్నారు. రాష్ట్రంలో 6.గ్యారెంటీలు ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అమలు అయ్యేలా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ హయంలో ఎక్కడ కూడా న్యాయం కనబడుటలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే నెరవేరుస్తుందన్నారు.కార్యక్రమంలో అనితామసుదన్ రెడ్డి, బెనహర్, బేక్కరి మధు, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, వసత, సంగీతా శంకర్, మహేష్, కుర్వ నరేష్,శేఖర్ యాదవ్, లక్ష్మణ్, బండి మల్లేష్, గులాం జహీర్, ఫాయాజ్, మమ్మద్ కాదర్, కదర్ సల్మాన్, కోట్ల చేనయ్య, తాహిర్, అబ్దుల్ హక్, అజీజ్, కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

అత్తకు ఐదు వేలు, కోడలుకు 3 వేలు

- బీజేపీకి తెలంగాణలో స్థానం లేదు
- దేశానికే మోడల్ తెలంగాణ
- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



నవ తెలంగాణ- మహబూబ్ నాగర్ ప్రాంతీయ ప్రతి నిధి

మూడోసారి హైట్రిక్ సాధించి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడితే అత్తకు పింఛన్ రూ.5000 కోడలుకు భృతి రూ.3000 ఇస్తాం. ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణలో బిజెపికి స్థానం లేదు. దేశానికే మోడల్ తెలంగాణ అయిందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు కల్వకుర్తి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక తల కొండపల్లి మండలానికి గృహలక్ష్మి కింద అనేకమందికి మూడు లక్షలు అంద జేయ నున్నామని అన్నారు. ప్రభుత్వం అందజేసే ఏ పథకంలోనూ దళారి వ్యవస్థ లేదని గుర్తు చేశారు. పథకాల కోసం ఎవరికీ ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని సూచి ంచారు. సాగు భూమితో నిమిత్తం లేకుండా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలో మరణించిన వారికి 5 లక్షల బీమా చెల్లిస్తామని ఆయన అన్నారు. పైన కెసిఆర్ ప్రభుత్వం కల్వకుర్తిలో జయపాల్ యాదవ్ గెలిస్తే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన సూచించారు. నెలలో రెండు గ్యాస్ సిలిండర్లు ఒక్కో దానికి రూ.400కే అందజేస్తా మన్నారు. అనేకమంది ఎన్నో వాగ్దానాలు చేస్తారని వాటిని నమ్మి మోసపోవద్దని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పడిన తపన చూస్తే ఆయనకు ఈ రాష్ట్ర అభివృద్ధి పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో మనకు అర్థం అవు తుందన్నారు. రాష్ట్రానికి ముఖ్య మం త్రిగా కేసీఆర్ ఉన్నంతకాలం సంక్షేమ పథకాల పట్ల ఎవరికి ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదన్నారు. నూట నలభై కోట్ల జనాభా శభాష్ అనే విధంగా రాష్ట్రంలో పాలన కొన సాగుతుందని ఆయన అభి నందించారు.తనపై నక్సలైట్లు 59 బుల్లెట్లు కాల్చారని, అయినా ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం వల్ల బతికి బయటపడ్డానని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారంలో రావాలని చూస్తున్న బిజెపికి ఇక్కడ స్థానం లేదని ఆయన అన్నారు. సభలో తల కొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు..

ఇచ్చిన హామీలను అమలుపరుస్తాం

- కాంగ్రెస్ నాయకులు ఏన్నం శ్రీనివాస్ రెడ్డి





నవతెలంగాణ- హన్వాడ

అరాచక టీఆర్ఎస్ పాలనను పారదూలాలని కాంగ్రెస్ నాయకులు ఏన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు రాష్ట్రంలో టీఆర్ఎస్ అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ అరాచక పాలన కొనసాగిస్తున్నాడని మండిపడ్డారు. ఈ అరాచక పాలనను ప్రజలు తరిమికొట్టాలని సూచించారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి తెలంగాణ తీసుకొస్తే నీళ్ల లేవు నిధులు లేవు యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈసారి మళ్లీ అధికారంలోకి వస్తే ఇబ్బందులు తప్పవన్నారు. గ్రామాలలో భయపడుతూ బతుకుతున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు.కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో పై ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు

కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రసాభాస

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల స్కీములు గూర్చి మాట్లాడుతుండగా మహబూబ్నగర్ పట్టణానికి చెందిన వ్యక్తి వచ్చి కర్ణాటకలో ఈ స్కీములు అమలు చేయడం లేదని ప్రశ్నించారు దీంతో కొంతసేపు రసాభాస జరిగింది పోలీసుల జోక్యంతో సభ నుండి ఆ వ్యక్తిని బయటికి పంపించారు కాగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ సమావేశంలో టిఆర్ఎస్ వ్యక్తులను పంపించి గొడవలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసం పోరాడుదాం బతుకమ్మ ఆడుదాం : ఐద్వా

నవతెలంగాణ - అయిజ

అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) అయిజ దుర్గ నగర్ కాలనిలో శనివారం ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించారు ఆట పాట కోలాటంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు మహిళలకు తగిన గౌరవం కల్పించాలన్నారు మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనుక పడ్డాయని విమర్శించారు.అందుకు ఉదాహరణ మణిపూర్ ఘటన అని తెలిపారు మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు అవసరమన్నారు తరచుగా మహిళలపై జరుగుతున్న హింసను దాడులను అరికట్టేందుకు నిరంతరం అలుపులేని పోరాటం చేస్తున్నది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) దేశవ్యాప్తంగా మహిళల పైన జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రజల గుండెల్లో ప్రశ్నించే గొంతుకగా నిలబడ్డ ఐద్వా సంఘం తరుపున అయిజ పట్టణ ప్రజలందరికీ బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోరాధమ్మ , కల్పన, పుష్ప, సైలజ, సుజాత,రాజేశ్వరి, కృష్ణా వేణి , రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



నిద్రపోతున్న ప్రపంచాన్ని మేల్కొపేదీ పోలీసులే

- అమరవీరుల సంస్మరణకు నేటికి సరిగ్గా 64 ఏండ్లు
- జిల్లా కలెక్టర్ రవి నాయక్, ఎస్పీ హర్షవర్ధన్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రపంచ మొత్తం నిద్రపోయిన మేల్కొని పనిచేసేది ఒక పోలీసులు మాత్రమే అని జిల్లా కలెక్టర్ రవి నాయక్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యటకంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం నిద్రపోతున్నా శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు మేల్కొని కాపలాగా ఉంటారని తెలిపారు. కుటుంబ సమేతంగా జరుపుకునే పండుగలను కూడా ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా వదిలేసి ప్రజల కోసం ప్రాణాలర్పించేవాడు పోలీస్ మాత్రమే అన్నారు. ప్రజల కోసం బతుకుతూ ప్రాణత్యాగం చేసే పోలీసుల పట్ల సానుభూతి, గౌరవం, ప్రజల కోసం పోలీసులు చేసే త్యాగాలకు సానుభూతి, గౌరవం చూపడం మనందరి బాధ్యత వారు గుర్తు చేశారు. జోన్-7, జోగులాంబ డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసులుగా విధులు నిర్వర్తించేందుకు ముందుకు వచ్చే వారికి విధుల నిర్వహణలో నూతనోత్తేజం, స్ఫూర్తి నింపడమే ముఖ్య ఉద్దేశమన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం 1959 చైనా దాడిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిన రోజుగా గుర్తు చేశారు. ఈ యుద్ధంలో ఎందరో సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు మరణించిన రోజు ఇది. అక్టోబరు 21, 1959న చైనా సైన్యంతో జరిగిన వీరోచిత పోరాటంలో లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పది మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని వారి స్మృతికి చిహ్నంగా జరుపుకుంటూ నేటికి సరిగ్గా 64 సంవత్సరాలు. ఇతర ఉద్యోగుల మాదిరిగా కొన్ని గంటలకే పరిమితం కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం పోలీసు ఉద్యోగం. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం. ఏ ఆపద వచ్చినా అందరూ పోలీసులను ఆశ్రయిస్తారు. ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులంటే. అన్ని సందర్భాల్లోనూ, అన్ని సమయాల్లోనూ పోలీసులు ముందుంటారు. ధనవంతుల నుంచి సామాన్యుల వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. దేశాన్ని ఆక్రమించే శత్రువుల నుంచి రక్షించేది ఆర్మీ సైనికులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను రక్షించేది, భద్రత కల్పించడం, సామాజిక ఆస్తులను కాపాడేది పోలీసులు.పోలీసులకు విశ్రాంతి అవసరమని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు.ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే పోలీసుల విధులు భిన్నంగా ఉంటాయన్నారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరూ పాల్గొనేలా బహిరంగ సభ కార్యక్రమం, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియోగ్రఫీ పోటీలు, సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. అనంతరం పోలీస్ హెడ్ కోర్టు నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లోని పరదేశి నాయుడు విగ్రహం వరకు ర్యాలీ నందు పాల్గొని, పరదేశి నాయుడు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, జైలు సూపరింటెండెంట్ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్స్, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్, జిల్లా పోలిసు సంఘం అధ్యక్షులు వెంకటయ్య, అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులు పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.



'జర్నలిస్టులు అద్దె ఇళ్లల్లో ఉంటున్నాం'

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

జర్నలిస్టులు అద్దె ఇళ్లల్లో ఉంటున్నామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్ అన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని మంత్రి కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్,కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ రవినాయక్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు జీవనవిధానం దీనంగా ఉందన్నారు. తప్పకుండా తమకు వెంటనే డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు చేయాలని కోరారు. అందుకు మంత్రి సానుకులంగా స్పందించి డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు చేస్తానని హమీనిచ్చారు.కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, కార్యనిర్వాక అధ్యక్షులు నర్సింహులు, జాతీయ కార్యదర్శి సభ్యులు ఉమామహేశ్వర్‌రావు,ఉపాధ్యక్షులు జంగీ,సంయుక్త కార్యదర్శులు రామకృష్ణ,రాష్ట్ర కమిటీ సభ్యులు రఫీ,ప్రధాన కార్యదర్శి రవికాంత్ నాయకులు శ్రీనివాస్,రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు



హడావుడిగా సీసీ రోడ్లు

- నాణ్యత మరిచినా పట్టించుకోరా?..
- బ్లాక్ కవర్ పరచకుండానే..
- నీళ్లు పట్టడం మరిచారు



నవతెలంగాణ -బల్మూరు

' వర్షాలకు ముసురులకు గత 8 ఏళ్లుగా మండల కేంద్రంలో అంతర్గత దారులు అధ్వానంగా మారి రాకపోకలకు ఎంతో ఇబ్బందులు పడుతున్నామని..ఆయా వార్డుల ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులకు మొం పెటుకుంటున్నప్పటికీ ఏనాడు ఎవరు పట్టించు కోలేదు. ఎంతో కాలంగా అడిగి వేసారి ఊరు కున్నామని ఎవరికి తెలియకుండానే మా కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభించారని ఎలాగైతే నేమి రోడ్డు బాగైతే సరి అనుకున్నాము. కానీ అధికారులు కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు జరుగుతున్న పట్టించు కోలేదని మండల కేంద్రంలోని వార్డుల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు' . మండల కేంద్రంలోని 10 11 వార్డులలో సుమారు 180 మీటర్ల మేర సీసీ రోడ్డును ఈనెల ఐదున ప్రారం భించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈ మధ్యనే వస్తుందని హడావిడి చేస్తూ నోటిఫికేషన్ వెలు వడితే పనులు చేయలేమంటూ అప్పటి కప్పుడు రోడ్డుపై కంప చెట్లను తొలగించి జెసిబి తో మట్టి తీయించి పనులు ప్రారం భించారు. భూమి గట్టి పడక ముందే రోలర్ తో తొక్కించక ముందే సీసీ రోడ్డు వేస్తే గుంతల మయంగా మారుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసినప్పటికీ కాంట్రాక్టర్లు అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. సీసీ రోడ్డుకు ముందు బ్లాక్ కవర్ పరచవలసి ఉండగా ఆ సైడు ఈ సైడు మధ్యలో ఖాళీగా కవర్ పరచకుండా సిసి రోడ్లు వేస్తుండడంతో బ్లాక్ కవర్ అయినా పరచండి అని గ్రామస్తులు చెప్పినప్పటికీ ఏమీ కాదంటూ సర్ది చెప్పుకున్నారు. ఇలా చేయడంతో కొంతకాలానికి సిసి రోడ్డు గుంతలుగా మారుతుందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు వేసినప్పటికీ నేటికీ 15 రోజులు అవుతున్న క్యూరింగ్ అయ్యేందుకు ఎవరు నీళ్ల పట్టడం లేదని ఎవరి ఇంటి ముందర వారు నీళ్ళ పట్టుకుంటున్నామని తెలిపారు. ఈ విషయమై ఓ సబ్ కాంట్రాక్టర్ వివరణ కోరగా సీసీ రోడ్డు అన్నాక సిమెంటు ఇసుక కంకర కలిపి వేస్తారని మాకంటే ఎంత బాగా ఎవరు వేయరని చెప్పుకున్నారు. నాసిరకం రోడ్డుపై సంబంధిత అధికారులు పూర్తిగా విచారణ చేపట్టాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.



సంస్కృతి సంప్రదాయాలు 'బతుకమ్మ' : కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను వెల్లివిరిసే విధంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అభినందనలు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందులో పనిచేసే మహిళా ఉద్యోగినులు బతుకమ్మలు చేసుకొని సాంప్రదాయ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీరక్షిత కె మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలకు కలెక్టర్ పూజలు చేశారు. అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. దసరా పండుగ, బతుకమ్మ పండగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా మహిళా అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందిస్తున్నాం



నవతెలంగాణ - వీపనగండ్ల

గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వైద్య సేవలు అందించాలని మండల వైద్యాధికారి డాక్టరు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం లకు ఆశ కార్యకర్తలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో విష జ్వరాలు సంభవిస్తున్నాయని ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తూ మందులు పంపిణీ చేయాలన్నారు నెలవారి చేసిన రిపోర్టులను అడిగి తెలుసుకున్నారు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, సూపర్వైజర్ లు, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ,వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవాలలో, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకారుల సంఘం సహాయ కార్యదర్శి గాడి లక్ష్మీనారాయణ ,మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, మరియు మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, స్వర్ణకారులు , కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు వాసవి సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

వనపర్తి : వనపర్తి పట్టణానికి చెందిన ప్రవీణ్ కుమార్ ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబానికి శనివారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చందర్ రూ ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రవీణ్ కుమార్ ఇటీవల పెద్దగూడెం క్రాసింగ్ వద్ద డబల్ బెడ్రూం ఇల్లు రావడంతో అక్కడే నివాసం ఉంటున్నాడు. వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చందర్ డబుల్ బెడ్ రూమ్ నివాస స్థలానికి వెళ్లి భార్య సుజాత గారు ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని విధాలుగా ఆదుకోవడంతోపాటుగా భవిష్యత్తులో పిల్లల చదువులకు ఆటంకాలు లేకుండా అవసరమైన సహాయాన్ని అవకాశం మేరకు అందిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో నరసింహ మహేష్ తదితరులు ఉన్నారు.

యోగ ,మెడిటేషన్‌తో కొలెస్ట్రాల్ ,గుండెపోటు దూరం

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

యోగ మెడిటేషన్‌తో కొలెస్ట్రాల్ ,గుండెపోటు దూరం అవుతాయని డిఎం అండ్ హెచ్ ఓ. జయ చంద్రమోహన్ అన్నారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనం జీవిస్తున్న టువంటి ఇప్పటి పరిస్థితులలో కేవలం టాబ్లెట్లు ఇంజక్షన్ల ద్వారా రోగాలను నయం చేసుకుంటున్నామని కానీ కొన్ని రోగాలకు టాబ్లెట్లతో పని లేకుండా ఆహార పద్ధతులను యోగా మెడిటేషన్ వంటి పద్ధతులను పాటించడం వల్ల చాలా రోగాలను దరిచేరకుండా చేయవచ్చునని అని తెలిపారు. కొన్ని రోగాలను ఆహార పద్ధతులను పాటిస్తూ ప్రతినిత్యం యోగ మెడిటేషన్ చేయడం ద్వారా బీపీ షుగర్ కొలెస్ట్రాల్ గుండెపోటు నుండి దూరంగా ఉండవచ్చునని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: జూపల్లి



నవతెలంగాణ - వీపనగండ్ల

కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని సంపత్ రావు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పథకం గురించి వివరించారు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు పలు పథకాలు కార్యకర్తలు గ్రామాల్లో పథకాలపై వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు .కొల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండ.ల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్త కళ్యాణ్ రామ్, చిదంబ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నిరంజన్ రెడ్డికి గెలిపించాలి

వనపర్తి : వనపర్తి జిల్లా వనపర్తి మండలం కసింనగర్, నగమ్మతాండ, కందిరీగ తాండ,ఎద్దులగిరి,అప్పాయిపల్లీ,అంజనగిరి, దత్తాయి పల్లి,చందాపూర్ ,గ్రామాలలో పర్యటించిన బి ఆర్ యస్ పార్టీ ఎన్నికల కమిటీ. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి(నీళ్ళ నిరంజన్ రెడ్డి) గారి సూచన మేరకు వనపర్తి బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కమిటీ అధ్యక్షుడు జీ శివన్న న్యాయవాది ఆధ్వర్యంలో ఎన్నికల కమిటీ గ్రామాలలో పర్యటించింది. కమిటీ గ్రామ గ్రామాన పర్యటిస్తూ రాబోవు ఎన్నికలను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ వాటి విశిష్టత గురించి వివరించి తమ అమూల్యమైన ఓటును సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి(నీళ్ళ నిరంజన్ రెడ్డి)గారు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను వనపర్తి మండల బి ఆర్ ఎస్ ఎలక్షన్ కమిటీ అధ్యక్షుడు జీ శివన్న న్యాయవాది కోరారు. ఈ కార్యక్రమ వేడుకలో ఎలక్షన్ కమిటీ అధ్యక్షుడు జీ.శివన్న న్యాయవాది తో కలిసి సభ్యులు రాజపేట సర్పంచ్ మాధవరెడ్డి, నాగవరం నరేష్, దత్తాయ పల్లి సర్పంచ్ దేవేందర్, చిట్యాల రాము, అచ్చుతాపురం నాయుడు, ధర్మ నాయక్ ఎంపీటీసీ క్రిష్ణగిరి తండా,శంకర్ నాయక్, చందా పుర్ ఉస్మాన్ ఉన్నారు.

ఆల సహకారంతోనే దుప్పల్లి గ్రామ అభివృద్ధి

నవతెలంగాణ- మదనాపురం

దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతోనే నిధులను తెచ్చుకొని దుప్పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని సర్పంచ్ శివశంకర్ అన్నారు.మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ఎన్నో కుటుంబాలకు లబ్ధి చేకూరిందని వెల్లడించారు.పూర్తి స్థాయి అభివృద్ధి జరగాలంటే మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని, అందుకు ప్రజలందరూ ఆదరించి కారు గుర్తుకు ఓటేయాలన్నారు. అనంతరం పార్టీ మేనిఫెస్టో పథకాలను వివరించారు.కార్యక్రమంలో నాయకులు,వార్డ్ సభ్యులు,యువకులు తదితరులున్నారు.



ఎన్నికల ఫిర్యాదులపై నివేదిక సమర్పించండి

- కలెక్టర్లను ఆదేశించిన ఎన్నికల ప్రధాన అధికారి

నవ తెలంగాణ వనపర్తి

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ సూచించారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి జిల్లా ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ, సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అవసరమైన అనుమతులు అన్ని సింగిల్ విండో ద్వారా లభించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కి వచ్చే దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేసి రాజకీయ పార్టీలకు నమ్మకాన్ని కల్పించాలని తెలిపారు. సి.విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిబంధనల ప్రకారం పరిష్కరించడమే కాకుండా ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వైకల్ స్టాటిస్టిక్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా సీజ్ చేసిన రూపాయలు, ఆభరణాలు ఎన్నికలకు సంబంధం కానివి ఉంటే తగిన ఆధారాలు చూపిస్తే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ప్రామాణిక నిర్వహణ పద్ధతి ప్రకారం సీజర్ విడుదల కమిటీ (,జిల్లా గ్రీవెన్స్) కమిటీ ద్వారా పంచనామా చేసి విడుదల



చేయాలని సూచించారు. విడుదల చేసిన విషయాన్ని మీడియా ద్వారా సైతం ప్రచారం చేయాలని తెలియజేశారు. సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తి కి ప్రామాణిక రశీదు ఇవ్వాలని ఆదేశించారు. సీజర్ కమిటీలో పోలీస్ సిబ్బంది మాఫ్టీ లో ఉంటే సీజ్ చేసే సమయంలో వారి గుర్తింపు కార్డును విధిగా చూపించాలని ఆదేశించారు. కొత్త ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద



లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కొత్తగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకున్న దరఖాస్తులు పరిష్కరించి కొత్త వారికి ఎపిక్ కార్డులు ముద్రించి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి నీ సూచించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, అందరూ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని
- జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సంస్కరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి పోలీసుల నుంచి గౌరవ వందనం తీసుకున్నారు. అనంతరం పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 189 మంది ప్రాణాలను త్యాగం చేశారని ఆమె తెలిపారు వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవుని ప్రార్థించారు అమరవీరుల కుటుంబాలను పరామర్శించారు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని కుటుంబాల సంక్షేమాన్ని వారికి ఆర్థికపరమైన ప్రయోజనాలను కల్పించామన్నారు.అనంతరం త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి యొక్క సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని అమరుల కుటుంబాలకు అండగా ఉంటామని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చిన మమ్మల్ని సంప్రదించవచ్చు నని సంస్కరణ





దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె తెలిపారు అనంతరం వారితో కలిసి అల్పాహారం చేశారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డిఎస్పి ఆనంద రెడ్డి జిల్లా ఎస్ బి ఇన్స్పెక్టర్ మధుసూదన్, సిసిఎస్ సి రవిపాల్ ,వనపర్తి సిఐ మహేశ్వర రావు, కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు సిఐ రత్నం, ఎస్సైలు ఆర్ఎస్ఐలు డిపిఓ, సిబ్బంది సివిల్ పోలీస్ సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

రైతుల పంటలు కాపాడాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలోని రైతులకు జూరాల ఎడమ కాలువ మహాత్మా గాంధీ భాగంగా డీ8 కాలువ రైతులకు చివరి ఆయకట్టు సాగులో నీరు వదిలి రైతుల పంటలు కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లా పెబ్బేరు, వీపనగండ్ల, చిన్నంబాయి, మండలాలలో రైతులు వరి, మిర్చి, ఉల్లి, వేరుశనగ పంటలు సాగు చేశారని తెలిపారు.చివరి అయకట్టుకు సాగునీరు రాక పంటలు ఎండిపోతు న్నాయన్నారు.మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా డీ8 కాలువ ద్వారా నీరు సరఫరా చేయాలని కోరారు. గోపాల్పేట్, పానగల్లు, మండలాల రైతులు వరి, వేరుశనగ పంటలు



వేశారని, గత వారం రోజులుగా చివరి ఆయాకట్టుకు, శాగాపురం, మదరావుపల్లి ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పంటలు చేతికి వచ్చే దశలో సాగునీరు సరిగా రావట్లేదని, డి8 కాల్వ లైనింగ్ 35 కిలోమీటర్లు చేయలేదన్నారు. స్ట్రక్చర్స్ నిర్మాణం చేయలేదని విమర్శించారు. తుడుకుర్తి దగ్గర రెండున్నర కిలోమీటర్లు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల సాగునీరు చివరి పొలాలకు రావటం లేదని, నీటిపారుదల శాఖ అధికారులు రోజువారిగా పర్యవేక్షణ చేసి రైతుల పంటలు కాపాడాలని, జూరాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా జూరాల ఎస్ ఈ స్పందించి సాగునీరు అందించాలని కోరారు. మహాత్మా గాంధీ ఎస్ ఈ స్పందించాలని లేనియెడల రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ హెచ్చరించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ తీరుపై ప్రొ సిడెంట్ అధికారి అసహనం

నవతెలంగాణ- వీపనగండ్ల

గోవర్ధనగిరి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ తీరుపై ప్రో ప్రొసిడింగ్ అధికారి సయ్యద్ సుల్తాన్ అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజు సామాజిక తనిఖీ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 1,4, 2022 నుండి 31, 3, 2023 మొత్తం 879 పనులు చేయగా, వేతనం కింద 4,7 0, 51,6 86 మెటీరియల్ కింద 78, 88,54 8, మొత్తం పనుల విలువ 5,4 9,40,2:34 ఖర్చు చేశామన్నారు. జరిగింది. వాటిపై 11, 10, 2023 నుండి 20, 10, 2023 వరకు గ్రామాలలో సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన సామాజిక సోషల్ ఆడిట్ కార్యక్రమంలో డిఆర్పీలు గ్రామాలలో వర్క్ ఫైల్స్ నిర్వహించే లేదన్నారు. సంతకాలు లేకుండా డబ్బులు డ్రా చేసుకోవడం జరిగిందని పనిచేసిన వారికి కూలి డబ్బులు రాకుండా పనికి వెళ్లని వారి పేర్ల మీద మాస్టర్ లో పేర్లు నమోదు చేసుకొని



డబ్బులు డ్రా చేసుకోవడం జరిగిందని ఈసీ చెక్ మేజర్ మూడు రకాల ఫోటోలు ఉండాలి కానీ ఒక్క ఫోటో కూడా లేవని, ఎస్టిమేషన్ లేవని, పట్టాదారు పాసుపుస్తకాలు ,ఆరోవర్ లేవని తనిఖీ బృందం చదివి అనిపించారు. ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ప్రెసిడెంట్ అధికారి సయ్యద్ సుల్తాన్ మాట్లాడుతూ పెనాల్టీగా మొత్తం 17,500, రికవరీగా 1660, ప్రొపస్ వైలెట్ అయినందుకు గా 39 మందికి సోకజ్ నోటీసులు, ఇవ్వడం జరిగిందన్నారు. గోవర్ధనగిరి ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలకు పాల్పడినపై అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు వచ్చిన ఇక మారవా కూలీల కడుపు కొట్టి ఎంత సంపాదిస్తావని అసహనం వ్యక్తం చేశారు. ప్రైవేటు సంస్థల్లో తక్కువ వేతనాలకు పనిచేస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తూ ఉంటారని ప్రభుత్వం ఉద్యోగం వచ్చిన తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్లు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తారని అసహనం వ్యక్తం చేశారు తీరు మార్చుకోవాలన్నారు.సామాజిక తనిఖీ బృందానికి ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఆడిట్ నిర్వహించడం జరుగుతుంది తీరా క్షేత్రస్థాయిలో వేశల్లో అవినీతి జరిగిందని చేతులు దులుపుకుంటూ తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని మొక్కుబడి సోషల్ ఆడిట్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆరోపణలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా అంబుడ్స్ పర్సన్ అధికారి సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో కథలప్ప, ఎస్ఆర్పి శ్రీనివాసులు, డిపిఆర్ రవి ఖాదర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్ శ్రీకాంత్ శ్యాంసుందర్ నరేష్ బాల శేషు రాజశేఖర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే బీరం సతీమణి

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలో వివిధ గ్రామంలో వివిధ కాలనీలో బతుకమ్మలతో ర్యాలీగా వచ్చి దుర్గామాత దగ్గరికి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆటపాటలతో సంబరాల లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి విజయమ్మ పాల్గొని ఘనంగా జరుపుకున్నారు అనంతరం బతుకమ్మలను గ్రామ ఊర చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యురాలు మూలనబి రజాక్, మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా , బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ నాయకులు కరుణాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, రాఘవేందర్ రెడ్డి , ఎత్తం బాల స్వామి తదితరులు పాల్గొన్నారు

గడప గడపకు ప్రజా చైతన్య యాత్ర



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలం అమ్మపల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామం ప్రజలు తరలివచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి గ్రామంలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి నాయకులు బాలరాజు భాస్కర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మారేపల్లి గ్రామం రుక్మద్దీన్ గడ్డ కాలనీలో కప్పర దశరథం ఇటీవలే మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బాధిత కుటుంబానికి పది వేల రూపాయలు అలాగే జడ్పిటిసి దయాకర్ రెడ్డి ముడు వేల రూపాయలను పంపించారు. ఈ ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ జడ్పిటిసి దయాకర్ రెడ్డి శనివారం మృతుడి కుటుంబాన్ని సందర్శించి ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ శ్రీరాములు నాయకులు స్వామి పరంధామల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రీవెన్స్ సెల్లుకు లక్ష రూపాయల నగదు అప్పగింత

నవతెలంగాణ - వనపర్తి రూరల్

శుక్రవారం నాడు రాత్రి పోలీస్ తనిఖీల్లో వనపర్తి జిల్లా పెద్దమందడి వద్ద పోలీసులు పట్టుకున్న లక్ష రూపాయల నగదును శనివారం జిల్లా గ్రీవెన్స్ సెల్ కు అప్పగించినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల విధుల్లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు కర్ణాటక రాష్ట్రం పరుషరామాపురం గ్రామానికి చెందిన ఇమ్రాన్ పాషా కారులో ప్రయాణిస్తుండగా వారి వద్ద లక్ష రూపాయల నగదు దొరికాయని వీరు ఎలాంటి రశీదు చుపించకపోవడం తో సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. శనివారం వాటిని గ్రీవెన్స్ సెల్ రిలీజ్ టీం కు అప్పగించడం జరిగిందని తెలిపారు. సంబంధిత వ్యక్తులు లక్ష రూపాయలకు సంబంధించిన సరైన ఆధారాలు చూపిస్తే వాటిని తిరిగి అప్పగించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

బీఆర్ఎస్ పార్టీకి విజేఆర్ రాజీనామా

నవతెలంగాణ - ఆత్మకూరు



వి.జే.ఆర్. ఫౌండేషన్ అధినేత వరకటం జగన్నాథ్ రెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వెనుక బడిన మక్తల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా జాతీయ పార్టీ నుండి మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో నిలువనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ మక్తల్ అసెంబ్లీ స్థానం మళ్లీ సిటింగ్ ఎమ్మెల్యేకి కేటాయించడంతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని అధిష్టానానికి పంపించినట్లు ఆయన తెలిపారు. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు త్వరలో ఒక జాతీయ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిధిలో ఉంటానని దీనికి నియోజక వర్గం ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని కోరారు.

పరిమితిని మించి నడిపితే చర్యలు

నవతెలంగాణ - మదనాపురం

యువత అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా నిలవాలని ఎస్సై మురళి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో వాహనాలు నడిపిన యువకులకు శనివారం నాడు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా వాహనాలలో పరిమితికి మించి ప్రయాణాలు చేస్తూ,అల్లర్లు చేస్తే కటిన చర్యలు తప్పవన్నారు.వాహనాలపై పనికి మాలిన అతి తెలివి సూక్తులను ఉపయోగిస్తూ వాటి దారిలో నడవడం సరికాదన్నారు.యువతను ప్రోత్సహిస్తూ వారి నడవడికకు తల్లితండ్రులు కూడా మంచి అలవాట్లను నేర్పించాలని వెల్లడించారు.అనంతరం వాహనాలపై ఉన్న చిల్లర పోస్టులను తీయించి వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు ఉన్నారు.

జగన్ వాడలో అన్నదానం

నవతెలంగాణ- ఆత్మకూరు



అమరచింత మండల కేంద్రంలో శనివారం జగన్ వాడలోని దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా దుర్గా మాత అమ్మవారి మండపం దగ్గర కీర్తిశేషులు నరసింహులు గౌడ్ గారి జ్ఞాపకార్థం అతని కుమారుడు కేషం నాగరాజుగౌడ్ తమ తండ్రి ఆత్మ శాంతికి కావాలని కోరుకుంటూ దుర్గా మాత మండపం దగ్గర అన్నదానం చేశారు. నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, మరియు కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ అవతారంలో అమ్మవారు



వనపర్తి రూరల్ : ఖిల్లా గణపురం కురువ గెరి శివాలయంలో శనివారం నాడు దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా అన్నపూర్ణ అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమానికి 2000 మంది హాజరయ్యారు ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజు ఉదయం అమ్మవారికి అభిషేకాలు సాయంత్రం మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ గ్రామం మొత్తంలో శివాలయం లో అమ్మవారు దీప నైవేద్యాలు నవరాత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కాగితాల మధు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం నందు ఏడవ రోజు శనివారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుబేర ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట దేవరాజు కోశాధికారి దాచా శివ కుమార్ కొండూరు నవీన్ యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు కల కొండ భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి అనంత ఉమావతి కార్యవర్గ సభ్యులు కొంపల శ్రీలక్ష్మి కొండూరు ప్రవీణ్ మంజుల ఆకుతోట సుప్రియ అరుణ శ్రీదేవి గాయత్రి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉమామహేశ్వరంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మండలం విమానాశ్రయం క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ తెలిపారు. శనివారం అమ్మవారిని కాలరాత్రి అమ్మవారిగా అలంకరణ చేసి విశిష్ట పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుండే కదా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేకమంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారన్నారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు నిత్యాన్నదానం చేశామన్నారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ దంపతులు కుటుంబ సభ్యులు ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వీరశాస్త్రి, ఈవో శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్ఓలకు ఫారం-12 డీపై అవగాహన



బల్మూరు : మండలంలోని బీఎల్ఓ అధికారులు ఫారం-12 డీ దరఖాస్తులను జాగ్రత్తగా నిర్వహించాలని తహసిల్దార్ ఎండి.సలీమొద్దీన్ సూచించారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్ఓల సమావేశం నిర్వహించారు. ఫారం-12 డీ ద్వారా బీఎల్ఓలు వారి గ్రామాలలో ఇంటింటికి తిరిగి దరఖాస్తు ఫారాలను నింపి అర్హులైన వారికి ఇవ్వాలని తెలిపారు. ఈ ఫారం-12 డీ ఫారం ద్వారా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, నడవలేని వికలాంగులకు ఈ ఫారాలపై అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. వికలాంగులు, వృద్ధులు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కును వినియో గించుకునేందుకు అవకాశం ఉందని, వారికి అవగాహన కల్పించవలసిన అవస రం ఉందన్నారు. వికలాంగులు, వృద్ధులకు అవగాహన కల్పించినట్లు తగిన సాక్షాదారాలు కూడా సేకరించాలని, ఇందుకు ముగ్గురు వ్యక్తులను ఎంపిక చేయాలన్నారు. మండలంలో 37మంది బీఎల్ఓలు, పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. 146 నుండి 182 వరకు పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు బీఎల్ఓలు తమ వంతు పూర్తి సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో డీటీ పరశు నాయక్, ఆర్ఐ పద్మ, బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

26న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ



అచ్చంపేట : ఈనెల 26న పట్టణంలోని చెక్‌పోస్ట్ సమీపంలో అచ్చంపేట ప్రజా ఆశీర్వాద సభ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జన సమీకరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష మంది జన సమీకరణ చేయాలని లక్ష్యంతో ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని పనిచేయాలన్నారు. సభా వేదికపైనే అచ్చంపేట అభివృద్ధికి నిధులు, టూరిజం అబ్ మంజూరుకు చేస్తారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బి.అరుణ, రైతు సమితి జిల్లా అధ్యక్షుడు పి.మనోహర్, నాయకులు అమినోదిన్, నాగయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులను సస్పెండ్




కొల్లాపూర్ : కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వివిధ సోషల్ మీడియా, సామాజిక మాధ్యమాలలో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ కార్యక్రమాలు చేస్తున్న పెద్దకొత్తపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్‌ని, వీపనగండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాము రాజశేఖర్‌ని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకాపు శివసేనా రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవుల నుండి, పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకునమోని రాము యాదవ్, తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి ఉదయ్‌కుమార్ యాదవ్, తాలూకా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శివరాజ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ కొల్లాపూర్ మండల అధ్యక్షులు కాటం మౌలాలి, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుపుల కురుమయ్య, పెంట్లవెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భోగ్యం నరసింహ్మ నాయుడు, పెద్దకొత్తపల్లి మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల నాగబాబు, కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసి డెంట్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, మహేష్, సద్దాం, రాజేందర్, వినయ్, మధు, చెన్నయ్య, భాస్కర్, పోతుల కిరణ్, వంశి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది



తెలకపల్లి : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది పైలెట్ కురు మూర్తి, ఈఎంటి గణేష్‌లు అందిం చిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామా నికి చెందిన అర్జున్ శనివారం తన ద్విచక్ర వాహనంపై ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామానికి వెళ్తుండగా తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని అర్జున్ తీవ్రంగా గాయపడగా సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని బాధితున్ని వెంటనే 108 అత్యవసర వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించారు. వ్యక్తి దగ్గర కింద పడి ఉన్న రూ.13వేల నగదు ఒక కార్బన్ స్మార్ట్ ఫోన్ దొరకగా జాగ్రత్త చేసి బాధితుని బంధువు శంకర్‌కు అందజేసి తమ మానవత్వాన్ని 108 సిబ్బంది చాటుకున్నారు. దీంతో పలువురు 108 అత్యవసర సిబ్బందిని అభినందించారు.

జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీగా నాగరాజు



ఊర్కొండ : నాగర్‌కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీగా ఊర్కొండ మండలం ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన సల్వాది నాగరాజును నియమించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొణిదెల రాము చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తన నియమాకానికీ కృషి చేసిన కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, మండల యువజన విభాగం మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకు లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఓర్సు ఆంజనేయులు, దుబ్బ శివ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని జెడ్పీహెచ్ ఎస్ స్కూల్‌లో 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థి ని, విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వ హించారు. పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజుల్లో జరిగిన తీపి గుర్తులను జ్ఞాపకి చేసుకొన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు, శాల్వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, శంకర్, రవి, శివకుమార్, ఆనంద్, కిరణ్ కుమార్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు ఎం.శంకర్, డి.లింగస్వామి, డి.మధు, జి.కృష్ణ, ఎల్.లింగం, ఎండి.అలిమ్, కాజా, పావని, ప్రియాంక, జయసుధ, గాయత్రి, మౌనిక, చైతన్య, పద్మ, రోజా, శారద, స్రవంతి, శ్రీనిధి, శ్రీవిద్య, మహేష్, యాదగిరి, రాముడు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్
- సదా అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుందాం
- శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసుల కర్తవ్యం





నవతెలంగాణ-కందనూలు

శాంతి భద్రతల పరిరక్షణ, దేశ సరిహద్దు రక్షణ కోసం విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఏఎస్పీ రామేశ్వర్ ఇతర పోలీసు అధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని భారీ ఏర్పాట్ల మధ్య ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పద ని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, పోలీస్ అధికారులు, పోలీసు ఉన్నతాధికా రులు, సిబ్బంది ముఖ్యంగా పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం సాయిధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనం సమర్పించి, ఆయుధాలను తలకిం దులుగా చేసి శోక్ శస్త్ర ద్వారా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా లో ఉన్న అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటాం. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యుల సమస్యలను వెంటనే పరిష్కరించి అన్ని విధానాల ఆదుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు. నివాళుల అనంతరం పాలనాధికారి బాధిత కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో 24గంటలు, నిరంతరం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తున్న పోలీసుల పాత్ర మరువలేనిదన్నారు. పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేం దుకు కృషి చేయాలన్నారు.

అనంతరం ఎస్పీ వైభవ్ గైక్వాడ్ మాట్లాడుతూ అక్టోబర్ 21 జాతీయ పోలీస్ చరిత్రలో ఎర్రని అక్షరాలతో లిఖించబడిన రోజన్నారు. 62 సంవత్సరాల క్రితం ఈరోజు భారత సరిహద్దుల్లో పహారా కాస్తున్న మన పోలీసు దళాలపై చైనీయులు దాడి చేశారు. ఈ ప్రదేశం లడక్ సమీపంలో అక్షయ చిన్ ప్రాంతంలో 19 అడుగుల ఎత్తులో ఉందని, 1959లో భారత్-చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఈ సంవత్సరం అసువులు బాసిన 189మంది పేర్లను అదనపు ఎస్పీ ఎస్ రామేశ్వర్ పలికారు. పోలీస్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా పట్టణంలో పట్టణ ప్రజలు, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని పట్టణంలో పలు ప్రధాన రహదారుల నుండి కొనసాగుతూ అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ పూర్తయింది. కార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పీలు, సిహెచ్ రామేశ్వర్, టి.భరత్ కుమార్, డీఎస్పీలు, మోహన్ కుమార్, సిఐలు, ఎస్సైలు పోలీసులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివని బహుజన ఐక్యవేదిక తాలూకా అధ్యక్షుడు, కొల్లాపూర్ నియోజక వర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కట్ట శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ జెడ్పిటిసి జములయ్య, నాంచారి కర్ణ లచ్చ గౌడ్, సింగోటం ఎల్లయ్య, బాలరాజు, పాశా, సీతా నాయక్ పాల్గొన్నారు.



చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా పెట్టాలి : కలెక్టర్

- చెక్ పోస్ట్‌ల వద్ద విధుల అధికారులకు మెజిస్ట్రీరియల్ పవర్స్

నవతెలంగాణ -అచ్చంపేట

చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా పెట్టాలని, చెక్‌పోస్ట్‌ల వద్ద నిర్వహించే ఎక్సైజ్, ఫారెస్ట్, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులకు మెజిస్ట్రీరియల్ పవర్ల ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూరు మృగవాని వద్ద గల అంతరాష్ట్ర చెక్‌పోస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దుల్లో ప్రతీ వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. చెక్‌పోస్టుల దగ్గర ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా ఎన్నికల అధికారికి లింగ్ ఉంటుందని, అదే విధంగా వీటిని ఎన్నికల కమిషన్ కూడా ఎప్పటికప్పుడు వీక్షిస్తుందన్నారు. అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద శనివారం రూ.69,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు, తనిఖీ చేస్తున్నట్లు చెక్‌పోస్ట్ అధికారిని ముంతాజ్ బేగం కలెక్టర్‌కు తెలిపారు. చెక్‌పోస్ట్‌ల వద్ద షిఫ్ట్‌ల వారీగా పకడ్బందీగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఆరు చెక్‌పోస్టుల ద్వారా నేటి వరకు రూ.ఒక కోటి 31 లక్షలకు పైగా నగదు, 2,251 లీటర్ల మద్యాన్ని, తదితర రకాల సామాగ్రులను సీజ్ చేశామన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే అధికారులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. చెక్‌పోస్ట్ వద్ద రిజిస్టర్లు తనిఖీ సందర్భంగా అమలు చేసే అంశాలను నమోదు చేశారు. ఇప్పటివరకు సీజైనా నగదుకు చెందిన వ్యక్తులు సరైన ఆధారాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నర్సింగ్ రావు 8790990502 నెంబర్‌ను సంప్రదించి గ్రీవెన్స్ అప్లై చేయాలని, అట్టి గ్రీవెన్స్‌ను పరిశీలించి జిల్లా గ్రీవెన్స్ అధికారుల ద్వారా సరైన ఆధారాలు ఉన్న నగదు సంబంధిత యజమానులకు సీరియల్ నెంబర్ల ప్రకారం అందజేస్తామన్నారు. జిల్లాలో సీజైన నగదు యజమానులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సూచించారు.



అనంతరం అచ్చంపేట పట్టణంలో జేఎంజే పాఠశాలలో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం భద్రతను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఏ ఒక్కరిని పరిసర ప్రాంతాలకు అనుమతించొద్దని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాలను కలెక్టర్ తిరిగి చూశారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, అచ్చంపేట డిఎస్పి కృష్ణ కిషోర్, అచ్చంపేట సీఐ అనుదీప్, తహసిల్దార్లు రెవెన్యూ, పోలీసు, అబ్కారి శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ విధులపై సెక్టార్ అధికారులకు అవగాహన




నవతెలంగాణ-కందనులు

పోలింగ్ రోజు ప్రారంభం నుంచి పూర్తి అయ్యేవరకు చేపట్టాల్సిన పనులపై సెక్టార్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి డిఆర్డిఏ నర్సింగ్ రావు సూచించారు. అప్పుడే సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు ఇతర ఎన్నికల సిబ్బందికి సరిగ్గా గైడ్ చేయగలుగుతారని చెప్పారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో పోలింగ్ డే రోజు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ పార్టీ నిర్వహించాల్సిన విధులపై సెక్టార్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డెమో ఓటింగ్ మిషన్ల ద్వారా పోలింగ్ రోజు చేయాల్సిన విధులు, డాక్యుమెంటేషన్‌పై మాస్టర్ ట్రైనర్లు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు మాక్ పోలింగ్ అయిందో లేదో పరిశీలించడం, మాక్ పోలింగ్‌లో నమోదైన ఓట్లను క్లియర్ చేయడం, పోలింగ్‌ను ప్రారంభించడం, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతాన్ని తెలపడం, పోలింగ్ ప్రారంభానికి, ముందు పోలింగ్ జరుగుతున్న సందర్భంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే తీసుకోవాల్సిన చర్యలు, పోలింగ్ పూర్తి అయిన ఈవీఎంలకు సీల్ వేయడం, సంబంధిత పత్రాలు పూరించడం తదితర అంశాలను నోడల్ అధికారులు, అధికారులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఎన్నికల మార్గదర్శకాలు, పోలింగ్ విధులపై ప్రతి అధికారికి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే ఎన్నికల పోలింగ్ సజావుగా పూర్తయ్యేలా మానిటరింగ్ చేయగలుగుతారన్నారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే సరైన రీతిలో పోలింగ్ అధికారులను గైడ్ చేస్తూ పరిష్కారం చూపుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ జిల్లాస్థాయి శిక్షకులు రాజశేఖర్ రావు, చంద్రశేఖర్ మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తుల వీరంగం





బల్మూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు బెంచీలు, కుర్చీలు, టేబుళ్లను అల్లకల్లోలం చేసి గందరగోళంగా పడేశారు. విషయం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పాఠశాలకు వచ్చి పరిశీ లించారు. ఎవరో గుర్తుతెలియని తాగుబోతు వ్యక్తులే ఈ పని చేసి ఉంటారని, మద్యం సీసాలు వాటర్ బాటిల్లు ఇక్కడ ఉన్నాయన్నారు. కొన్ని బెంచీలు, కుర్చీలు కూడా కనిపించడం లేదన్నారు. ఈ విషయమై బల్మూరు పోలీసులకు, గ్రామ సర్పంచ్‌కు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్‌కు తెలియజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గ్రామంలోని వ్యక్తులే ఈ పనికి పాల్పడి ఉంటారని పాఠశాలలు దేవాలయంతో సమానంగా చూసుకోవాలని మన ఊరిలో మన పాఠశాలను ఇలా చేసుకోవడం మంచి పద్ధతి కాదని.. ఎవరో ఈ పనికి పాల్పడిన వ్యక్తులు వారిని గుర్తించడం పెద్ద సమస్య కాదని, మన గ్రామస్తులే చేసి ఉంటారని ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే గ్రామస్థులమే తగిన బుద్ధి చెప్పి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పలువురు గ్రామస్తులు హెచ్చరించారు.

పదవుల కోసం అమ్ముడుపోయే వారి మాటలు నమ్మి మోసపోవద్దు..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి : పదవుల కోసం అమ్ముడుపోయిన నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోతే ఐదు సంవత్సరాల పాటు ఇబ్బందులు పడక తప్పదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నేను తపించి పోతున్నానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి కృషి చేస్తుంటే కొంతమంది స్వార్థపరులు అడ్డు పుల్లలు వేస్తున్నారని మండిపడ్డారు. నిన్న మొన్నటి వరకు నా వెంట ఉన్న కొంతమంది స్వార్థపరులు పదవుల కోసం పార్టీ మారి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటివారికి ఎన్నికల తర్వాత గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు వంశీచంద్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన వెంకట స్వామి ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశం వేడుకకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పిలిచిన వెంటనే గృహప్రవేశానికి వచ్చినందుకు వెంకటస్వామి దంపతులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, తురక రాజు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.



అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం పట్టివేత

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



కందనూలు : తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నిక ల నేపత్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎలెక్షన్ కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన 06 చెక్‌పోస్టులు, (01) ఇంటర్ స్టేట్ చెక్‌పోస్ట్, (05) ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద వచ్చే ప్రతి వాహనాలను 24/7 తనిఖీ చేశామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. దీనిలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీలో 24గంటలలో, 20 క్యాష్ సీజ్ కేసులు చేసి రూ.23,63,300 క్యాష్‌నీ సీజ్ చేశామన్నారు. 17 లిక్కర్ కేసులు చేసి 345.95లీటర్స్ మద్యాంని సీజ్ చేశామ ని తెలిపారు. అందులో 106లీటర్ సార, 239.95లీటర్ల బీర్లు ఐఎంఎఫ్ఎల్ సీజ్ చేమని, సీజ్ అయిన లిక్కర్ అమౌంట్ అందజ రూ.1,73,054 ఉంటుందన్నారు. అలాగే 15 కేసులు చేసి 24మందిని బైండ్ ఓవర్ చేశామని, అలాగే 01 అయుదాన్ని స్వాదీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం పంపిణీ



కలవకుర్తి టౌన్ : పేద ప్రజలకు కడుపునిండా రెండు పూటలా భోజనం పెట్టేందుకు ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టింది. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల స్వార్థం కారణంగా పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సక్రమంగా రేషన్ బియ్యం అందడం లేదు. గతంలో ప్రైవేటు వ్యాపారుల వద్ద ప్లాస్టిక్ బియ్యం అమ్ముతున్నారనే వార్తలు విన్నాం. అయితే నేరుగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారానే ప్లాస్టిక్ బియ్యం పంపిణీ అవుతున్నాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో చెప్పకనే తెలుస్తుంది. చారకొండ మండలంలోని జూపల్లి గ్రామంలో శనివారం రేషన్ షాప్ ద్వారా పంపిణీ అయినా బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం వచ్చాయి. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు బియ్యంలో ఉన్న ప్లాస్టిక్ బియ్యాన్ని పక్కకు తీసి వాటిని ఫోటో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇంత జరుగుతున్న ఇప్పటికీ రెవెన్యూ అధికారులు నోరు విప్పడం లేదు. ప్లాస్టిక్ బియ్యం తింటే పరిస్థితి ఏమిటి అంటూ జూపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం కొనసాగుతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జూపల్లి వ్యవహారంపై కలెక్టర్ స్పందించి ఈ బియ్యం ఎక్కడినుంచి వచ్చాయి. ఇందులో ప్లాస్టిక్ బియ్యం ఎలా కలిశాయన్న వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో చూద్దాం.

కల్వకుర్తిపై ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ : కసిరెడ్డి



కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపించిం దని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో ఓ టీవీ ఛానల్ ఏర్పాటు చేసిన వివిధ పార్టీ నాయకుల డిబేట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిం చారు. 2014 నుంచి 18 వరకు కల్వకుర్తి ఎత్తిపో తల పథకం తో పాటు నియోజకవర్గంలో అనేక గ్రామాల అభివృద్ధికి కృషి చేశానన్నారు. ఎత్తిపోతల పథకం విషయంలో అప్పటి మంత్రి హరీష్‌రావు సహకారంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి చేయించి ప్రధాన కాలువలకు సాగునీరు అందించానన్నారు. 2018 నుంచి 23 వరకు స్థానిక ప్రజాప్రతిల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంత రైతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడు తున్న సమయంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో పాటు ఆయన అనుచరులు అడ్డు తగిలారు. నియోజకవర్గంలో జరిగిన పరిస్థితులను వివరిస్తుంటే అడ్డుత గలడం ఏంటని ఆయన మండిపడ్డారు.



మద్యం పట్టివేత

అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలోని టూరిజం హోటల్ మలుపు దగ్గర శనివారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై మద్యం తీసుకు వెళుతున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మండల పరిధిలోని కోనేరు గ్రామానికి చెందిన గోపాల్ నాయుడు అనే వ్యక్తి తన బెల్ట్‌షాప్‌లో మద్యాన్ని విక్రయించేందుకు తీసుకు వెళుతుండగా తమ పోలీస్ సిబ్బందితో కలిసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, మద్యం మొత్తం రూ.31,790 విలువచేసే మద్యంతో పాటు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

ఏడవ రోజు కొనసాగుతున్న నవరాత్రులు



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలోని అంబావని ఆలయం లోని ఏడవ రోజు అంబా భవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలోని ఏడవ రోజు అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకారం చేశారు. కార్యక్రమంలోని గ్రామ మహిళలు ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గట్టు-గద్వాల బస్సు బంద్

గట్టు : గత రెండు రోజులుగా బలగేర, గట్టు, ఆరగిద్ద, మల్దకల్ మీదుగా నడుస్తున్న బస్సు రద్దు చేయబడింది. దీని కారణంగా కొంత మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తాజాగా శనివారం గట్టు మండలం వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, యువతి యువకులు, వృద్ధులు హైదరాబాద్ నుండి తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలుకు స్టేషన్‌లో 12గంటలకు దిగారు. మెల్లగా నడుచుకుంటూ స్టేషన్ సమీపం లో ఉన్న రోడ్డుపై మధ్యాహ్నం 2గంటల వరకు ఎదురు చూస్తున్నారు. ఇది గమనించిన కొందరు రెండు రోజుల నుంచి గట్టు బలగేరకు బస్సు పోవడం లేదని తెలిపారు. ఆ సమయంలో ఆకలి, దూప, ఆటోలు లేవు.. అపుడు వారి పరిస్థితి వర్ణనాతీతం. దీనిపై ఆర్టీసి అధికారులను వివరణ అడుగగా "మల్దకల్ నుండి మద్దెలబండ గట్టు బలగేర వరకు రోడ్డు అధ్వానంగా ఉన్న కారణంగా, విద్యార్థులకు సెలవులు ఉన్న కారణంగా, అదేవిధంగా, ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించడం కారణంగా రావట్లేదని గ్రామస్తులు అంటున్నారు.

బెయిల్‌పై విడుదల..



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ అంగన్వాడి సమస్యలపై పోరాటం చేస్తుంటే ఆయన పై పోలీసులు కేసు పెట్టి జైలుకు పంపించడం జరిగింది. శుక్రవారం రాత్రి బెయిల్‌పై విడుదల అయ్యారు. విడుదలైన పేట సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాంకు సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా సీఐటీయూ కార్యదర్శి కురుమూర్తి మరియు నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి



నారాయణపేట టౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో గల బాపునగర్ బీసీ కాలనీలో శనివారం స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్.రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి యస్.రాజేందర్ రెడ్డిని గెలిపించా లని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు ఎన్నో చేపట్టిందని కారు గుర్తుకు ఓటు వేసి మూడవసారి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



క్రిష్ణ : మండల పరిధిలోని కున్సి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై శనివారం అవగాహన సదస్సును మాగనూర్ బ్రాంచ్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ సుమన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం వారిచే బ్యాంక్ ద్వారా అందే పలు పథకాలు, సేవలను ఆట, పాట, బుర్ర కథల రూపంలో బ్యాంక్ వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రీజన ల్ మేనేజర్ రవికిషోర్ రెడ్డి మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలపై రైతులు తమ ఖాతాల ద్వారా నగదు లావాదేవీలు జరపాలన్నారు. పంట పెట్టుబడుల నిమిత్తం బ్యాంకు రైతులకు రుణాలిస్తుందని, పంట విక్రయిం చిన అనంతరం వచ్చిన డబ్బులు బ్యాంకుల్లో భద్రపర్చుకోవచ్చని తెలిపారు. సామాజిక భద్రత పథకాలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ, ప్రధాన మంత్రి సురక్షా భీమ యోజన, బ్యాంక్ జనరల్ బీమా ఏడాదికి వెయ్యి, ఆటల్ పెన్షన్ యోజనలో 16 ఏండ్ల నుంచి 40 ఏండ్లలోపు యువకులు, రైతులు బీమా చేసుకోవాలన్నారు. డిజిటల్ లావాదేవీల పద్ధతులతోపాటు, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఖాతాదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ జీ సురేష్ రెడ్డి, ప్రణయ్ కుమార్, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఎంపీటీసీ రామచంద్ర, సోమశేఖర్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగిపు

- నత్త నడకన అనే వార్తకు స్పందన



నారాయణపేట టౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో గల వార్డ్ నెంబర్ 24లో శనివారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచురిత మైన నత్త నడకన.. పైప్‌లైన్ లీకేజీ పనులు అనే వార్తకు మున్సిపల్ సిబ్బంది స్పందించి చాలా రోజుల నుండి వార్డులో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. మున్సిపల్ కార్మికులు పిచ్చి మొక్కలను తొలగించుతుండగా పేపర్లో ప్రచురితమైతే తప్ప మున్సిపల్ సిబ్బంది పనులు చేయరా అని వార్డు ప్రజలు కార్మికులను ప్రశ్నించారు. వార్డులో మున్సిపల్ జవాన్ సుదర్శన్ విధులు ఎప్పుడు ఎక్కడ నిర్వహిస్తున్నారో తెలియడం లేదని ప్రజలు అంటున్నారు. వార్డులో మున్సిపల్ సిబ్బంది జవాన్ ఫోన్ నెంబర్లను గోడలపై రాస్తే ప్రజలు కమిషనర్‌కు వెంబడే వార్డులో ఎక్కడెక్కడ చెత్తాచెదారం పేరుకుపోయిన విషయాలు తెలిపడా నికి అవకాశముంటుందని ప్రజలు కోరుతున్నారు. మిషన్ భగీరథ పనులు వెంటనే ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రమా దపు హెచ్చరిక బోర్డులు పెట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజనికుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియ మావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎంసీఎంసీ, నగదు, బంగారం పట్టివేత, సి విజల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్‌లతో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమా వళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీల, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ యాప్ ద్వారా, ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తుల కు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి ఎంసీఎంసీ ధృవీకరించాలని, ప్రతి రోజూ ఎంసీఎంసీ, సువిధ యాప్, ఆఫ్‌లైన్ దరఖాస్తులపై ఎన్నికల అధికారి దృష్టి సారించాలన్నారు. ఎన్నికల సమయంలో



నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుందనే అంశాలను తెలియజే స్తూ రశీదు తప్పనిసరిగా అందించాలన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు రూ.10లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలని, రూ.10లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ



అధికారులకు అప్పగించాలన్నారు. సదరు నగదుపై వచ్చే అపీల్‌లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారన్నారు. ఎన్నికల సమయంలో మనం సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన అభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలని, అదే విధంగా సంబంధిత వ్యక్తులు చేసిన అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం ప్రెస్‌కు అందించాలన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు మయాంకమిట్టల్, అశోక్ కుమార్, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఏవో నర్సింగరావు, ఎన్నికల సూపరింటెండెంట్ బాలచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి : ఎస్పీ



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

దేశ ప్రజల రక్షణ కోసం పోలీసులు చేసే త్యాగం వెల కట్టలేనిదని, ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్పీ రితిరాజ్ అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని ఎస్పీ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అమరవీరుల స్మారక స్థూపానికి జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవితో కలసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించి అమరవీరులకు నివాళు లర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అమరులైన 189మంది పోలీస్ అమరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1959 అక్టోబరు 21న పంజాబ్‌కు చెందిన 21మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూ భాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్‌పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడిందని, ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారన్నారు. హాట్ స్ప్రింగ్ అంటే వేడి నీటి బుగ్గ అని అర్థం కాని భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్ర స్థలంగా రూపు దిద్దుకుంది, ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శిం చి నివాళులు అర్పించడం ఆనవాయితీ అన్నారు. ఇలా ప్రతి సంవత్సరం ఎంతో మంది పోలీసు అమరుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు సమాజం స్వేచ్ఛా వాయు వులు పీలుస్తూ ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్నామన్నారు దేశవ్యాప్తంగా ఈ ఏడాది ప్రాణ త్యాగం చేసిన 189 మందిని స్మరిస్తూ వారికి జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీసుల తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ తమ కర్తవ్యం పట్ల నిజాయితీగా ఉంటుందన్నారు. తీవ్రవా దం, ఉగ్రవాదం వంటి విచ్ఛిన్నకర శక్తులు నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులను అరికట్టి ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి అమరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజాసేవకు మేము అంత పునరాంకితం అవుతామని సగర్వంగా తెలిపారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ మరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అమరవీరులను స్మరించుకుంటు పోలీస్ ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది ర్యాలీని ఎస్పీ జెండ ఊపి ప్రారంభించారు. డీఎస్పీ కార్యాలయం నుండి బయలుదేరిన ర్యాలీ పోలీస్ అమరులకు జోహార్లు అంటూ నినాదిస్తూ, బ్యాండ్, డబ్బులతో ముందుకు కొనసాగుతూ కృష్ణవేణి చౌక్, న్యూ బస్‌స్టాండ్, ఓల్డ్ బస్‌స్టాండు వరకు కొనసాగింది. ర్యాలీలో ఎస్పీ స్వయంగా పాల్గొని ముందుకు నడిపించారు. పాత బస్ స్టాండ్ వద్ద కళా బృందం సభ్యులు అమరుల త్యాగాలను స్మరిస్తూ పడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిఎస్పీ పి.వెంకటేశ్వర్లు, సాయుధ దళ డిఎస్పీ ఇమ్మనియోల్, సిఐలు శ్రీనివాసులు, శివ శంకర్, బాగావంత్ రెడ్డి, రాజు, రమాస్వామి, శివ కుమార్, రాజు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, బరోసా సిబ్బంది పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలోకి వలసల జోరు

నవతెలంగాన-గట్టు

గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం లో గట్టు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి 150 మంది కార్యకర్తలు పెద్ద ఎత్తున శనివారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ సమక్షంలో సమితిలో చేరారు. ఈ సందర్భం గా ఆయన కండువా కప్పి నడిగడ్డ హక్కుల పోరాట సమితిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం లో బలిసినవాళ్ళు ఒకవైపు, బహుజనులు మరొకవైపు ఉన్నారని నీతి, నిజాయితీ, నిక్కచ్చితో పోరాడుతున్నవారికి నడిగడ్డ ప్రజలు త్వరలోనే పట్టడం కట్టబోతున్నా రని, బీరు, బిర్యానీ, మద్యం, డబ్బువంటి ప్రలోభాలకు ఆశపడకుండా నిజాయితీ గా బహుజన నాయకత్వాన్ని మెచ్చుకొని నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరుతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహనీయుడు అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే బలమైన ఆయుధంతో బలిసిన వాళ్లకు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. రాజ్యాధికారం వైపు ముందుకు సాగే విధంగా నడుచుకుందామని, నడిగడ్డలో విద్యా వైద్యం సంక్షేమం అభివృద్ధి వైపు దిశగా



ముందుకు కొనసాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు పరశురాముడు, జిల్లా కార్యదర్శి లవన్న, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను పట్టించుకోని రాజకీయ పార్టీలు



నవతెలంగాణ-ఊట్కూర్

రాష్ట్ర జనాభాలో 20లక్షల వరకు ఉన్న మా దివ్యంగుల గురించి ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోవ డం లేదని వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ నాగేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల 35వేల దివ్యాంగులు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం హాస్యస్పదంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 21 రకాల దివ్యాంగులు మొత్తం కలిపి దాదాపు 80 లక్షల వరకు వికలాంగుల ఓటు ఉందని ఆయన తెలిపారు. ఇంత ఓటు బ్యాంకు ఉన్న మమ్మల్ని ఏ రాజకీయ పార్టీ కూడా మానవతుక్య తంతో కూడా చూడకుండా ఒక ఓటర్గానే భావిస్తున్నారు. తప్ప కనీసం కనికరం కూడా లేని పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో దాపురించింద పేర్కొన్నారు. కానీ మా గురించి మేనిఫెస్టోలో ఏ పార్టీ కూడా ఫలానా మీకు ఆదుకుంటామని మేనిఫెస్టోలో చెప్పిన పాపాన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు దక్కాల్సిన ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు నిధులు నియామకాలు అన్ని మంట కలిశాయని పేర్కొన్నారు. 2016 హక్కుల చట్టం నీరుగారిపోయింది. చట్టబద్ధంగా రావాల్సినవి కూడా రావట్లేదు హక్కుల ని ఆగం అయిపోతున్నాయన్నారు. కావున దివ్యాంగ మిత్రులారా మనం మేల్కో వాల్సిన అవసరం ఆసన్నమైనది నేటి పాలకులు మనకు పెన్షన్ డబ్బులతోనే పరిమితం చేస్తున్నారు కావున ఈ కింది విధముగా 2016 హక్కుల చట్టం పూర్తిగా అమలు కావాలి. ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్, విద్యలో నాలుగు శాతం రిజర్వేషన్, 10 లక్షల దివ్యాంగ బంధు ఇవ్వాలన్నారు. ప్రతి దివ్యాంగునికి డబుల్ బెడ్ రూమ్, ప్రతి దివ్యాంగునికి హెల్త్ కార్డు, ప్రతి దివ్యాంగునికి 10వేల పెన్షన్, వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌ను మేనిఫెస్టో పొందుపరిచే పార్టీలకు మనం సపోర్ట్ చేయాలన్నారు. మనం ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. సమావేశంలో తిరుపతయ్య లక్ష్మి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచెర్ల గ్రామానికి చెందిన వడ్డే ఇంద్రయ్య అనే వ్యక్తి ఆకస్మికంగా మరణించడం జరిగింది. విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శనివారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ మృతుని కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిని కుటుంబ సభ్యులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ రవికుమార్, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉన్నారు.

లలిత త్రిపుర సుందరీ దేవిగా అలంకరణ



కందనూలు : శ్రీనివాస సిండికేట్, నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాస వి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు శనివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని లలిత త్రిపుర సుందరీ దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్‌తో పాటు కమిటీ సభ్యులు పలు సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు జోషి పాండురంగ శర్మ నేతృత్వంలో అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అశేష భక్త జనావళి గోపూజ విశేష పూజ ఉత్సవ మూర్తికి అభిషేకాలు నిత్య హెూమం సామూహిక పూజ మహా నీరాజనం ప్రదోష పూజ లలితా సహస్రనామ పారాయణం సామూహిక కుంకుమార్చన పంచ హారతులు డోలోత్సవం పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆలయంలో ప్రతినిత్యం జరుగుతున్న పూజా కార్యక్రమానికి వేలాది మంది భక్తులు రావడం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. నటరాజ నృత్య కళామందిర్ కర్నూలు వారిచే ప్రదర్శించిన వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర సంగీత నృత్య రూపకం ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.

మాదారంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు..

ఊరుకొండ : దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి శివసాయి రైస్ మిల్ యాజమాన్యం కుటుంబ సభ్యులు, గ్రామ యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రమోహన్, కృష్ణవేణి, రోహన్, అశ్విత, లక్ష్మమ్మ, రోహిత్ రెడ్డి, రాజేందర్, ఆకాష్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ రహదారి అస్తవ్యస్తం

నవతెలంగాణ-గట్టు

బలిగేర గ్రామం నుంచి ఐజకు వెళ్లాలంటే 20 నిమిషాలు పడుతుంది ఇప్పుడు వెళ్లాలంటే సుమారు గంటకు పైగా ఐతుంది రైచూర్ కర్నూలు అంతర్జాతీయ రహదారి రైచూర్ నుంచి ఐజాక్ సుమారు రోజుకు రాత్రి పగలు వందలకు పైగా వాహనాలు వెళ్తా ఉంటాయి గట్టు మండలం నుంచి ఐజ పట్టణానికి నిత్యం ప్రతిరోజు సుమారుగా వందలకు పైగా ప్రజలు వారి యొక్క సొంత పనుల మీద నిత్యం వెళుతూనే ఉంటారు కానీ ఈ రోడ్డుని ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఈ రోడ్డు వైపు ఒక జిల్లా అధికారి గాని ప్రజాప్రతినిధులు గాని ఈ రోడ్డు వైపుని పట్టించుకునే నాధుడు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ ఉంటారు కానీ ఒకవేళ ఏమైనా రోడ్డు ప్రమాదం ఏర్పడితే గాని నిండు గర్భిణీ స్త్రీలు గాని అదేవిధంగా అత్యవసర సమయంలో వెళ్లాలంటే చాలా ప్రమాదకరంగా ఏర్పడుతుంది ఈ రోడ్డు కూడా వెళ్లాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిల్ల వలసిన పరిస్థితి ఏర్పడుతుంది కానీ ఎన్నిసార్లు చెప్పినా



ఎంతమంది ధర్నా చేసినా కానీ రోడ్డు మాత్రం పట్టించుకునే నాధుడే లేదు ఈ రోడ్డు బలిగేర నుంచి మిట్టదొడ్డి వరకు కంకర వేసి వదిలిపెట్టారు ఆ కంకర వేసి వదిలిపెట్టడం వల్ల రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లో నాశమై పోతున్నామని రైతులు ఎన్నోసార్లు ధర్నాలు చేసిన కూడా అధికారులు ప్రజాప్రతినిలో పట్టించుకోవడం లేదు రైతులు వేసుకున్న పంటలకి పంటలు రాక నానా ఇబ్బందులు పడుతున్నారు కానీ ఎవ్వరు కూడా పట్టించుకోలేకపోవడం దారుణమని గ్రామస్తులు రైతులు వాపోతున్నారు ఇప్పుడు ఎలక్షన్ టైం ఎన్నికలు కోడ్ ఉన్నందున కూడా మరి దారుణంగా అయిపోతుంది ఇప్పటికే 8 సంవత్సరాలు గడిచిపోయిన కానీ ఈ రోడ్డు బాగు చేసే నాధుడు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అంటున్నారు ఈ రోడ్డుకి ఎప్పుడు మోక్షం వస్తుందో లేదో అనే గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు కనీసం జిల్లా అధికారులు రోడ్డుని వేస్తారని గ్రామస్తులు ఎదురుచూస్తూ ఉన్నారు